




e-paper
click to download

# లండన్‌లో 'తాల్' బాలలదినోత్సవం

లండన్: మన సంప్రదాయాలపై ముందుతరం వారికి అవగాహన కల్పించేందుకు తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా 'తాల్' ఇటీవల లండన్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో ముందుగా బాలల దినోత్సవం ప్రాముఖ్యతను బాలలకు వివరించారు.

తూర్పు, పశ్చిమ లండన్‌లోని ప్రవాసులు తమ పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలపాల్గొన్నారు. తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ ఆధునిక భారతదేశ నిర్మాణానికి చేసిన సేవలను స్లైడ్ షో ద్వారా వివరించారు. పిల్లల కోసం పలు పోటీలు నిర్వహించారు. 'లిటిల్ సోల్జర్స్' చిత్రాన్ని ప్రదర్శించారు.

నాలుగు గంటలపాటు జరిగిన ఈ బాలల దినోత్సవంలో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారని 'తాల్' సమాచార కార్యదర్శి మల్లేష్ కోటా తెలిపారు. ఆటలు, విజ్ఞాన సంబంధ కార్యక్రమాల్లో పిల్లలు చురుగ్గా పాల్గొన్నారు. 'తాల్' అధ్యక్షుడు డాక్టర్ రాములు ఆహూతులకు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో రాగసుధ, సంజయ్ భీరాజు, కిరణ్ పసునూరి తమ వంతు సహాయమందించారు.